నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
06.
nipuna
Every Wednesday Free Supplement
7 ఫిబ్రవరి 2024
పేజీలు 8

## మంచు చిరుతపులి

మధ్య ఆసియా నడిబొడ్డున ఉన్న కిర్గిజిస్థాన్ జాతీయ చిహ్నంగా మంచు చిరుతపులిని ప్రకటిస్తూ దేశాధ్యక్షుడు సదిర్ జపరోవ్ జనవరి 1న అధికారిక నోట్ విడుదల చేశారు. పురాతన కిర్గిజ్ సంస్కృతిలో పాంథెరా అన్సియా (మంచు చిరుతపులి) అత్యంత గౌరవప్రదమైన జంతువు. ఆ సంస్కృతిలో ఈ పులిని ధైర్యం, శక్తికి చిహ్నంగా భావిస్తారు. 2013లో ఈ దేశ రాజధాని బిష్కెక్‌లో గ్లోబల్ స్నో లియోపార్డ్ ఫోరమ్‌ను నిర్వహించారు.

2వ పేజీ తరువాయి

**రైతులు:** దేశంలో రైతు కేంద్రీకృత విధానాలు అమలు చేస్తున్నారు. పంటలకు మద్దతు ధరలను క్రమంగా పెంచడం, పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా దేశ వ్యాప్తంగా 11.8 కోట్ల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ కావడం, 4 కోట్ల మంది రైతులకు ఫసల్ బీమా యోజన అందుతుంది. ఈ నామ్ ద్వారా 1,361 మార్కెట్లలో 1.8 కోట్ల మంది రైతులకు సేవలు అందుతున్నాయి.

**నారీ శక్తి ముందడుగు:** పదేండ్లలో మహిళల సాధికారత, ఆత్మగౌరవం కోసం అనేక చర్యలను ప్రభుత్వం తీసుకున్నది. ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు రూ.30 కోట్ల ముద్ర రుణాలు అందించారు. ఉన్నత విద్యను అభ్యసించే మహిళలు 28 శాతం పెరిగారు. ట్రిపుల్ తలాక్ రద్దు, లోక్‌సభ/ అసెంబ్లీల్లో 3వ వంతు రిజర్వేషన్లు, పీఎం ఆవాస్ యోజన కింద 70 శాతం మహిళా లబ్ధిదారులకే మంజూరు చేశారు. వీటి వల్ల మహిళల ఆత్మగౌరవం పెంచగలిగారు.

## బీఈడీ ఓడీఎల్ ప్రోగ్రామ్

**హైదరాబాద్‌లోని డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2023-24 విద్యాసంవత్సరానికిగాను కింది కోర్సులో ప్రవేశాల కోసం ప్రకటన విడుదల చేసింది.**



**కోర్సు:** బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ (బీఈడీ) ఓడీఎల్ (ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్)- 2023-24 (తెలుగు మీడియం)

**అర్హతలు:** కనీసం 50 శాతం మార్కులతో బీఏ/బీఎస్సీ లేదా బీకాం, బీసీఏ, బీబీఏ లేదా తత్సమాన డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులై ఉండాలి. ప్రాథమిక విద్యలో టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ పూర్తి చేసి ఉండాలి.

**వయస్సు:** 2023, జూలై 1 నాటికి 21 ఏండ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితి లేదు.

**ఎంపిక:** ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా

**ఎంట్రన్స్ టెస్ట్ విధానం**

- దీనిలో మూడు పార్ట్స్ ఉంటాయి
- మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది
- 100 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఇస్తారు
- పార్ట్- 1లో జనరల్ ఇంగ్లిష్ నుంచి 25 ప్రశ్నలు- 25 మార్కులు
- పార్ట్ -2లో తెలుగు నుంచి 25 ప్రశ్నలు- 25 మార్కులు
- జనరల్ మెంటల్ ఎబిలిటీ (లాజికల్ అండ్ అనలిటికల్ రీజనింగ్, వెర్బల్, అబ్‌స్ట్రాక్ట్ రీజనింగ్) నుంచి 50 ప్రశ్నలు- 50 మార్కులు
- ఆన్‌లైన్ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) విధానంలో పరీక్ష నిర్వహిస్తారు
- పరీక్షను తెలుగు మాధ్యమంలో నిర్వహిస్తారు

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:**

**పరీక్ష తేదీ:** మార్చి 5 (మధ్యాహ్నం 2.30 నుంచి 4.30)

**వెబ్‌సైట్:** https://braou.ac.in

## నార్మ్‌లో పీజీడీఎం

**హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్)లో 2024-26 విద్యాసంవత్సరానికిగాను పీజీడీఎం కోర్సులో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **ప్రోగ్రామ్:** పీజీడీఎం (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్)
- **సీట్ల సంఖ్య:** 66
- **అర్హతలు:** అగ్రికల్చర్ లేదా అనుబంధ విభాగాల్లో డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు క్యాట్ 2023/ సీమ్యాట్ 2024 స్కోర్ సాధించి ఉండాలి.
- **ఎంపిక:** క్యాట్/సీమ్యాట్ స్కోర్, పర్సనల్ ఇంటర్వ్యూ, అనలిటికల్ రైటింగ్ స్కిల్ టెస్ట్, షార్ట్ ప్రెజెంటేషన్, అనుభవం, అకడమిక్ స్కోర్ తదితరాల ఆధారంగా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 29
- **వెబ్‌సైట్:** https://naarm.org.in/home

5వ పేజీ తరువాయి

**విద్యాప్రమాణాలు**

- విషయ అవగాహన- 45%, 36 మార్కులు
- వ్యాఖ్యానించడం- 12.5%, 10 మార్కులు
- సమాచార నైపుణ్యం- 12.5%, 10 మార్కులు
- సమకాలీన అంశాలపై ప్రతిస్పందన- 11.25%, 9 మార్కులు
- పట నైపుణ్యాలు- 12.5%, 10 మార్కులు
- ప్రశంస, సున్నితత్వం- 6.25%, 5 మార్కులు
- ప్రశ్నలు విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న జ్ఞానాన్ని, అవగాహన సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని పరీక్షించేలా రూపొందిస్తారు.
- వనరుల అభివృద్ధి, సమానత (భూగోళం, అర్థ శాస్త్రం), సమకాలీన ప్రపంచం, భారతదేశం (చరిత్ర, పౌరశాస్త్రం) అనే పాఠ్యాంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు.
- పట నైపుణ్యాన్ని బాగా సాధన చేయాలి. పాఠశాలలోనే కాకుండా ఇంటివద్ద కూడా ఇండియా, వరల్డ్ మ్యాప్‌లలో ప్రధాన ప్రాంతాలు, అంశాల ఉనికిని స్వయంగా ప్రాక్టీస్ చేయాలి.
- భారతదేశ పటం, ప్రపంచ పటం అంతర్గత చాయిస్‌తో ఇస్తారు.
- సమకాలీన అంశాలపై ప్రతిస్పందనకు రోజూ దిన పత్రికలు చదవాలి.
- పాఠ్యాంశాల చివరన ఉన్న కీలక పదాలు, నిర్వచనాలు, పట్టికలు, గ్రాఫ్‌లను బాగా విశ్లేషణ చేసుకుంటూ చదవాలి.



### 'ఆంగ్లం' అంటే ఆగం కావద్దు

**80 మార్కులు - సమయం 3 గంటలు**

**పార్ట్-ఎ 60 మార్కులు**

ఎ) రీడింగ్ కాంప్రహెన్షన్, స్టడీ స్కిల్స్- 32 మార్కులు

బి) వొకాబులరీ, గ్రామర్- 8 మార్కులు

సి) క్రియేటివ్ రైటింగ్- 20 మార్కులు

**పార్ట్-బి** 20 X 1 = 20

- ప్యాసేజ్/ పోయెం- 5 మార్కులు
- వొకాబులరీ, గ్రామర్- 15 మార్కులు
- సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో చదివితే గ్రామీణ విద్యార్థులు సైతం పదికి 10 గ్రేడ్ పాయింట్లు సాధించవచ్చు. ఆంగ్లంలో ప్రతి అంశంపై ప్రాథమిక అవగాహన ఉంటే అత్యధిక స్కోర్ చేయవచ్చు.
- ఇంగ్లిష్ రీడర్‌లోని పాఠాలు, పోయెమ్స్‌కు సంబంధించిన ముఖ్యాంశాలను అవగాహన చేసుకుని ముఖ్యమైన పాయింట్లు గుర్తుంచుకుంటే ఏ ప్రశ్నకయినా సులభంగా సమాధానం రాయవచ్చు.
- ప్రశ్నపత్రంలో గద్య, పద్య భాగాలను చదివి, అన్‌సీన్ ప్యాసేజ్, అన్‌సీన్ పోయెంలను అవగాహన చేసుకుని అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రాస్తే తేలికగా 32 మార్కులు సాధించవచ్చు. అందుకు అనుగుణంగా ప్రిపేర్ కావాలి.
- వాక్య దోషాలను సరిచేయడం, ప్రిపోజిషన్స్, ఆర్టికల్స్‌పై ఇచ్చిన వ్యాసంలో ఉన్న ఖాళీలను పూరించడం ప్రాక్టీస్ చేయాలి.
- ఇచ్చిన గద్యభాగాన్ని చదివి స్వయంగా సంభాషణ రూపంలో గాని, ప్రొఫైల్ రూపంలో గాని, సందేశ రూపంలో గాని రాయగలిగేటట్లు సిద్ధమవ్వాలి.
- టెక్స్ట్‌బుక్‌లో ప్రతి యూనిట్ వెనుక ఉన్న గ్రామర్ ప్రాక్టీస్ చేయాలి.
- వ్యాకరణాంశాల్లో పదాలకు అర్థాలు, సరైన సమాధానాలను గుర్తించగలగాలి.
- బిజినెస్, పర్సనల్ లెటర్స్ రాయడం నేర్చుకోవాలి. సందర్భోచిత లేఖలు, బయోగ్రాఫికల్ స్కెచ్, కన్వర్జేషన్, బయోడేటా తయారీ వంటి అంశాలపై దృష్టి పెడితే ఉపయోగకరం.
- ఏదైనా విషయంపై వ్యాసం లేదా రిపోర్టు రాయగలిగేలా సిద్ధం కావాలి. అందుకు పాఠశాలల్లో జరిగే కార్యక్రమాలు చిల్డ్రన్స్ డే, టీచర్స్ డే, రిపబ్లిక్ డే వంటి కార్యక్రమాలపై అవగాహనతో రాయగలిగేలా సిద్ధం కావాలి.
- గ్రామర్ ప్రశ్నలను ఒకటికి రెండు సార్లు చదివితే సమాధానాలు రాయడం సులభం.

**Steps taken to ensure the passing of Low Proficient 10th Class Students:**

- ware of the Question Paper patt ern, which bit contains which.

**questions and how to answer .**

- Revision systematically, going bit wise, according to the question paper pattern.
- Reading comprehension is very important for a student to get a good score. Select important reading passages from the text book and practice with ample number of possible questions.
- Making a list of the most important Verbs and Adverbs and their meaning will also help the very low proficient students to attain basic skills to understand the sentences.
- Practice writing or saying simple sentences using those verbs and adverbs.
- Basic tenses and usage of different tenses in different situations. But do not spend much time on this.
- Meanings of the different question words (What, Who, When, etc.)
- Understand the questions based on the key words in the given question.This way can guess and understand the meaning of the question even though we do not know the meaning of all the words in the question.
- Frame simple questions based on a paragraph. Let this be a daily practice.
- Reading process and meaning making of a given passage.
- Identify Discourses (skeletal Structures) models given in lower class text books how to modify such model discourses according to the question given in the exam.
- Collect a few simple stories and passages to practice comprehension of new passages.

**నిర్మాణాత్మక (అంతర్గత ) మూల్యాంకనం**

- పాఠశాలలో నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకన పరీక్షలు నిర్వహిస్తారు. నిర్మాణాత్మక మూల్యాంకనం నుంచి తీసుకునే 20 మార్కుల్లో కనీసం 7 మార్కులు సాధించాలి. ఒక నిర్మాణాత్మక మదింపునకు 50 మార్కులుంటాయి. ఇందులో వ్యక్తిగత ప్రతిస్పందనలకు 10 మార్కులు, పాఠ్యపుస్తక ప్రశ్నలకు (రాతపని) 10 మార్కులు, ప్రాజెక్ట్ వర్క్‌కు 10 మార్కులు, స్లిప్ టెస్ట్‌కు 20 మార్కులుంటాయి. నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకన మొత్తాన్ని '5'కు కుదించి ఫలితం ఇస్తారు. 10 మార్కుల మొత్తాన్ని 8తో, 20 మార్కుల మొత్తాన్ని 16తో భాగించడం ద్వారా '5'కి కుదించి మొత్తం 20 మార్కుల ఫలితాన్ని అంతర్గత మదింపుగా బోర్డుకు అందజేస్తారు. ఇందులో కనీస మార్కుల నిబంధన లేదు. జీవ, భౌతిక శాస్త్రాలకు కలిపి 20 మార్కులకు నిర్మాణాత్మక మూల్యాంకనం చేస్తారు. ఈ 20 మార్కుల్లో జీవ, భౌతిక శాస్త్రాలకు 10 మార్కుల చొప్పున కేటాయించారు. 10 మార్కులకు 3 1/2 మార్కులు పొందాలి. మొత్తం 7 మార్కులు సాధించాలి. మిగతా విషయాల్లో 20 మార్కులకు 7 మార్కులు పొందాలి.

### గ్రేడింగ్ విధానం

| గ్రేడ్ సంబంధిత సబ్జెక్టుల్లో | గ్రేడ్ పాయింట్లు |
|---|---|
| A1 91 to 100 marks | 10 |
| A2 81 to 90 marks | 9 |
| B1 71 to 80 marks | 8 |
| B2 61 to 70 marks | 7 |
| C1 51 to 60 marks | 6 |
| C2 41 to 50 marks | 5 |
| D1 35 to 40 marks | 4 |
| D2 0 to 34 marks | 3 |

### పరీక్షల టైం టేబుల్

సమయం ఉదయం 9.30 నుంచి 12.30 వరకు

| తేదీ | వారం | సబ్జెక్ట్ |
|---|---|---|
| 18.03.2024 | సోమవారం | తెలుగు |
| 19.03.2024 | మంగళవారం | హిందీ |
| 21.03.2024 | గురువారం | ఆంగ్లం |
| 23.03.2024 | శనివారం | గణితం |
| 26.03.2024 | మంగళవారం (ఉదయం 9.30 నుంచి 11 వరకు) | సైన్స్ పార్ట్-1 భౌతిక రసాయన శాస్త్రం |
| 28.03.2024 | బుధవారం (ఉదయం 9.30 నుంచి 11 వరకు) | సైన్స్ పార్ట్-2 జీవశాస్త్రం |
| 30.03.2024 | శనివారం | సాంఘిక |
| 1.04.2024 | సోమవారం | ఓఎస్సెస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్- 1 (సంస్కృతం, అరబిక్), ఎస్సెస్సీ వొకేషనల్ కోర్స్ (థియరీ) (ఉదయం 9.30 నుంచి 11.30 వరకు) |
| 2.04.2024 | మంగళవారం | ఓఎస్సెస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్- 2 (సంస్కృతం, అరబిక్) |